క్లుప్తంగా

విగ్రహ పునః ప్రతిష్ట ఉత్సవాలు ప్రారంభం


విగ్రహానికి అభిషేకం చేస్తున్న భక్తులు

నరసన్నపేట: స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదురుగా ఉన్న మజ్జి గౌవరమ్మ తల్లి విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమం గురువారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. ఆలయాన్ని రూ.10 లక్షలతో అభివృద్ధి చేసి విగ్రహాన్ని ప్రతిష్టిస్తున్నారు. ఈ మేరకు గురువారం పూజలు ప్రారంభించారు. సత్యవరం గ్రామానికి చెందిన రుత్వికులు విగ్రహ ప్రతిష్ట నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గౌవరమ్మ తల్లి విగ్రహానికి భక్తులు అభిషేకాలు నిర్వహించారు.

రహదారి నిర్మాణం త్వరలో పూర్తిచేస్తాం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

నరసన్నపేట: మండలంలోని రావులవలసతో పాటు ముషిడిగట్టు పంచాయతీ ఉప్పరిపేట, పోలాకి మండలంలోని ఓ ప్రధాన రోడ్డు త్వరలో పూర్తిచేస్తామని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ హామీ ఇచ్చారు. ఆరోగ్య శిబిరం ప్రారంభానికి వచ్చిన ఎమ్మెల్యే దృష్టికి రహదారి సమస్యను రావులవలస గ్రామస్తులు తీసుకువచ్చారు. రోడ్డు అధ్వానంగా ఉందని, నాలుగేళ్లుగా రోడ్డు నిర్మాణం పూర్తి కావడం లేదన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రోడ్డు విశ్వసముద్ర సంస్థ నిర్మాణ పనులు చేస్తుందని, కొన్ని కారణాల వల్ల జాప్యం అవుతుందని వివరించారు. ఇప్పటికే రావులవలసలో కొంత వరకు రోడ్డు పనులు చేశామని, మిగిలిన పనులు వీలున్నంత తొందరగా పూర్తిచేస్తారన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు బుల్లయ్య, తదితరులున్నారు.

22న వైఎస్సార్‌సీపీ సమావేశం

నరసన్నపేట: ఈ నెల 22న నరసన్నపేటలోని ఎన్‌ఏఆర్ కల్యాణ మండపంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ స్థాయి కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ ఆరంగి మురళి, జేసీఎస్ కన్వీనర్ సురంగి నర్సింగరావు గురువారం తెలిపారు. సాయంత్రం 2 గంటల నుంచి సమావేశం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో పార్టీ ఉత్తరాంధ్ర జోనల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి బొత్స సత్యనారాయణ, రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు, మరో మంత్రి సీదిరి అప్పలరాజుతోపాటు పార్టీ జిల్లా అధ్యక్షుడు, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ పాల్గొంటారన్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలతోపాటు పార్టీ సీనియర్, క్రియాశీలక కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్పొరేషన్ డైరెక్టర్లు హాజరుకావాలన్నారు. పార్టీ పిలుపుమేరకు నిర్వహించనున్న బస్‌యాత్రను విజయవంతం చేయాలని కోరారు.

ఇసుక ర్యాంప్ పరిశీలన


ఇసుక ర్యాంప్‌ను పరిశీలిస్తున్న తహసీల్దార్ చక్రవర్తి

కొత్తూరు: మండలంలోని పాసుటూరు గ్రామం సమీపంలో గల వంశధార నదిలో ఇసుక అక్రమంగా తరలిస్తున్నారంటూ వచ్చిన ఫిర్యాదుల మేరకు స్థానిక తహసీల్దార్ చక్రవర్తి ఇసుక ర్యాంప్‌ను గురువారం పరిశీలించారు. ఇసుక తవ్వకాలకు ఎటువంటి అనుమతులు లేకపోవడంతో అప్పటికే అక్కడ ఇసుక తరలించేందుకు ఉన్న వాహనాలను తహసీల్దార్ పంపించేశారు. అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే వాహనాలు సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని ఇసుక ర్యాంప్ నిర్వాహకులకు హెచ్చరించారు. వీఆర్వో రాజగోపాలరావు ఉన్నారు

వీల్‌చైర్ అందజేత


వీల్‌చైర్ అందజేస్తున్న ఎంఈఓ బాలరాజు

సరుబుజ్జిలి: దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని ఎంఈఓ డి.బాలరాజు అన్నారు. మండలంలోని వీరభద్రాపురం మండల ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న దివ్యాంగ విద్యార్థిని సీపాన మనీషాకు స్థానిక భవిత కేంద్రం ఆవరణలో గల ఫిజియోథెరపీ సెంటర్ వద్ద ప్రభుత్వం ఉచితంగా అందించిన వీల్‌చైర్‌ను గురువారం అందజేశారు. ఫిజియోథెరపిస్ట్ శాంతి గ్రేస్, ఐఈఆర్టీ ఉపాధ్యాయిని అలేఖ్య, ఎంఐఎస్ కోఆర్డినేటర్ పైడి మురళీకృష్ణ, సీఎంఆర్టీలు బెండి చిన్నారావు, రోహిణి, రామినాయుడు, ఎమ్మార్సీ సిబ్బంది రమణ, తారక్ పాల్గొన్నారు.

ప్రజల వద్దకే వైద్య సేవలు

పేద, సామాన్య కుటుంబాలకు గ్రామాల్లోనే మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ప్రజాప్రతినిధులు, అధికారులు పేర్కొన్నారు. గురువారం పలు పంచాయతీల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. స్పెషలిస్టు వైద్యులు హాజరై రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


ఆమదాలవలస రూరల్: వంజంగిలో వైద్య సేవల గురించి అడిగి తెలుసుకుంటున్న స్పీకర్ తమ్మినేని సీతారాం


పాతపట్నం: కాగువాడలో రోగులకు మందులు అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి


మెళియాపుట్టి: జాడుపల్లిలో సీమంతాలు చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి


పోలాకి: బొద్దాంలో పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్


జలుమూరు: తలతరియాలో పేర్లు రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్న గ్రామస్తులు


ఆమదాలవలస వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్


నరసన్నపేట: రావులవలసలో బాలామృతంతో చేసిన కేక్‌ను కట్ చేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్


సారవకోట: ధర్మలక్ష్మీపురంలో ఆరోగ్య పరీక్షల కోసం పేర్లు నమోదు చేసుకుంటున్న ప్రజలు


కొత్తూరు: నివగాంలో పౌష్టికాహారాన్ని పరిశీలిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


పొందూరు: అచ్చిపలవలసలో వైద్య సేవలందిస్తున్న వైద్యులు

డిమాండ్లు పరిష్కరించాలని వినతి

కొత్తూరు: తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ తూర్పుకాపులు గురువారం కొత్తూరులో ఆందోళన చేపట్టారు. స్థానిక గోగుల రామారావునాయుడు కల్యాణ మండపం నుంచి ర్యాలీ ప్రారంభించారు. నాలుగు రోడ్ల కూడలి వద్ద మానవహారంగా ఏర్పడ్డారు. బజారువీధి, రాజవీధి మీదుగా స్థానిక తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ చక్రవర్తికి తూర్పుకాపు సంఘం ప్రతినిధులు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధి శెట్టి భానోజీరావు, తదితరులు మాట్లాడారు. తూర్పుకాపులు ఉన్న బీసీ–డీ జాబితాలో ఐదేళ్ల క్రితం పలు అగ్ర కులాలను విలీనం చేశారన్నారు. తూర్పుకాపులు విద్య, ఉద్యోగ రంగాల్లో తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. బీసీ–డీలో విలీనమైన అగ్రకులాలను ఓబీసీ జాబితాలో చేర్పించేందుక ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఈ కులాలను ఓబీసీలో చేర్చితే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో కూడా తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. అగ్రకులాలను ఓబీసీలో చేర్చితే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. తూర్పు కాపుల కోసం ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని కోరారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, పలు రంగాలకు చెందిన నేతలు పాల్గొన్నారు.


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సంఘం ప్రతినిధులు


వరి పంటలో తెగుళ్లపై అప్రమత్తం

ఎల్.ఎన్.పేట: వరి పంటకు ఆశించే తెగుళ్ల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి పైడి లతశ్రీ అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో గ్రామ సచివాలయ వ్యవసాయ సహాయకులతో గురువారం సమావేశం అయ్యారు. ఈ ఏడాది ఖరీఫ్ వరిసాగు ప్రారంభం నుంచి వర్షాలు, వాతావరణ పరిస్థితులు అనుకూలించటంతో పంటలు ఆశాజనకంగా ఉన్నాయన్నారు. ప్రస్తుతం వరిపంటను తెగుళ్లు, దోమపోటు ఆశించటంతో రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. గ్రామ సచివాలయ వ్యవసాయ సహాయకులను సంప్రదించి తెగుళ్ల నివారణకు మందులు పిచికారీ చేయాలన్నారు. రైతులు విచక్షణా రహితంగా పురుగు మందులు పంటపై పిచికారీ చేయవద్దని సూచించారు.

భక్తిశ్రద్ధలతో పూజలు


జలుమూరు: శ్రీముఖలింగం ఆలయంలో పూజలు అందుకుంటున్న వారాహి అమ్మవారు


జలుమూరు: శ్రీముఖలింగం ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహిస్తున్న భక్తులు


పాతపట్నం: అంతరాబ కూడలిలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి విగ్రహం


సారవకోట: మండల కేంద్రంలోని దుర్గాదేవి విగ్రహం వద్ద సమూహిక కుంకుమార్చనలు చేస్తున్న మహిళలు


పాతపట్నం: మహా చండిదేవిగా నీలమణిదుర్గ అమ్మవారు


ఆమదాలవలస: మండల వీధిలో దుర్గాదేవి విగ్రహానికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గ్రామాల్లో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. ఆలయాల్లో దుర్గాదేవి అమ్మవారికి గురువారం అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. విశేష, కుంకుమ పూజలు చేశారు. మండపాల్లో భవానీ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్


పాతపట్నం: నీలమణిదుర్గ ఆలయంలో లలితా సహస్ర పారాయణం చేస్తున్న మహిళలు


ఆమదాలవలస రూరల్: దన్నానపేటలో అఖండ దీపారాధన

సీఎం జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం

● స్పీకర్ తమ్మినేని సీతారాం


మాట్లాడుతున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస రూరల్: రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతున్న వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరలా ముఖ్యమంత్రిగా చేసేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేద్దామని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో ఏపీకి సీఎం జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ నవంబర్ 1 నుంచి 10వ తేదీ వరకు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ప్రతీ గ్రామంలో నిర్వహించాలన్నారు. మళ్లీ జగనన్న ఎందుకు కావాలో ప్రజలకు వివరించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషిచేస్తున్న జగనన్నకు ప్రతిఒక్కరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ బెండి గోవిందరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్, మాజీ వైస్ ఫ్లోర్ లీడర్ ఎ.ఉమామహేశ్వరరావు, డీసీసీబీ డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, సచివాలయాల మండల కో ఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్, మాజీ కౌన్సిలర్లు దుంపల శ్యామలరావు, దుంపల చిరంజీవి, పొన్నాడ చిన్నారావు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గృహ సారథులు, గ్రామవలంటీర్లు పాల్గొన్నారు.

అధికారుల తీరుపై సభ్యుల ఆగ్రహం


అధికారులను ప్రశ్నిస్తున్న సభ్యుడు

సరుబుజ్జిలి: అధికారులు విధి నిర్వహణలో సక్రమంగా వ్యవహరించడం లేదని సభ్యులు ధ్వజమెత్తారు. ఎంపీపీ కిల్లి రమాదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మురళీమోహన్‌కుమార్ శాఖల వారీగా చర్చ నిర్వహించారు. రొట్టవలస గ్రామానికి చెందిన 200 ఎకరాల ఇనాం భూములకు ఈ–క్రాప్ నమోదు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని సర్పంచ్ మూడడ్ల భద్రమ్మ సభ దృష్టికి తెచ్చారు. రొట్టవలస సచివాలయం వీఆర్వో బాధ్యతారాహిత్యం వల్ల భూసర్వే తప్పలుగా నమోదుచేశారని, వీఆర్వో విధులకు కూడా పూర్తిగా రావడం లేదని సర్పంచ్ ఫిర్యాదు చేశారు. క్షేత్రస్థాయిలో అగ్రికల్చర్ అసిస్టెంట్ పర్యటన చేయడం లేదని, ఈ–క్రాప్ కూడా సక్రమంగా నమోదు రావడంలేదన్నారు. చినకాగితాపల్లి, విజయరాంపుర అగ్రికల్చర్ అసిస్టెంట్ల పనితీరు కూడా సక్రమంగా లేదని విజయరాంపురం సర్పంచ్ బెండి అప్పలనాయుడు ఫిర్యాదు చేశారు. మూలసవలాపురం రేషన్ డిపోకు అరకొర సరకులు పంపిణీ చేయడం వల్ల కార్డుదారులు ఇబ్బంది పడుతున్నారని జెడ్పీటీసీ సభ్యుడు సురవరపు నాగేశ్వరరావు తెలిపారు. నాడు–నేడు ఏఈ బాధ్యతారాహిత్యం వల్ల ప్రభుత్వం నిధులు మంజూరుచేసినా బిల్లులు చెల్లించడంలేదని రొట్టవలస సర్పంచ్ భద్రమ్మ సభ దృష్టికి తెచ్చారు. ఏఈపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండల ప్రత్యేకాహ్వానితుడు కిల్లి వెంకటగోపాల సత్యనారాయణ, ఏఎంసీ చైర్మన్ బెవర కృష్ణవేణి, వైస్ ఎంపీపీలు శివానందమూర్తి, అనిల్‌కుమార్, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం


బొద్దాంలో సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

● ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

పోలాకి: మండలంలోని శివారుగ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. బొద్దాంలో గ్రామ సచివాలయం, అంగన్‌వాడీ కేంద్రాలను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో హరిశ్చంద్రపురం నియోజకవర్గంలో అభివృద్ధికి నోచుకోని శివారుగ్రామాల అభివృద్ధికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అందులో భాగంగానే కాళింగపేటలకు రహదారి సౌకర్యంపై దృష్టిపెట్టడంతోపాటు, పిన్నింటిపేట వ్యాపార కేంద్రానికి సచివాలయస్థాయి గుర్తింపు తెచ్చినట్లు చెప్పారు. వంశధార కాలువ ద్వారా సాగునీటికి అడ్డంకులు లేకుండా వేసవిలో సైతం నీరు అందేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ ప్రాంతంలో ఉన్న వారు రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి అండగా నిలవాలని కోరారు. స్థానిక సర్పంచ్ బెండి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, మండల పరిషత్ సలహాదారు ముద్దాడ బైరాగినాయుడు, వైస్ ఎంపీపీ కలగదండు తాతారావు, పార్టీ మండల అధ్యక్షుడు కణితి కృష్ణారావు పాల్గొన్నారు.

ఉచిత కుట్టు శిక్షణ ప్రారంభం


కుట్టు శిక్షణను నేర్చుకుంటున్న మహిళలు

పొందూరు: మండల కేంద్రంలోని సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో సత్యసాయిబాబా ఆలయంలో గురువారం మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ ప్రారంభించారు. 41 రోజులపాటు నిర్వహించనున్న ఈ శిక్షణ కేంద్రాన్ని సత్యసాయి సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.లక్ష్మణరావు ప్రారంభించారు. 27 మంది మహిళలకు శిక్షణ అందిస్తున్నామని పొందూరు సత్యసాయి సేవా సమితి కన్వీనర్ డి.రాధాకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో స్కిల్‌డెవలప్‌మెంట్ అధికారి బి.నర్సాంగరావు, జిల్లా సత్యసాయి మందిరాల డెవలప్‌మెంట్ ఇన్‌చార్జి ప్రసాదరావు, రామచంద్రరావు, పప్పల నాగేశ్వరరావు, పి.తరిణయ్యశెట్టి తదితరులు పాల్గొన్నారు.

భూముల రీసర్వే వేగవంతం

ఎల్.ఎన్.పేట: సమగ్ర భూముల రీసర్వే సకాలంలో పూర్తిచేయాలని తహసీల్దార్ ఆర్.అప్పలరాజు అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయంలో మండల సర్వేయర్లు, వీఆర్వోలతో గురువారం సమావేశమయ్యారు. మండలంలో 47 రెవెన్యూ గ్రామాల్లో సర్వే చేపట్టామన్నారు. మరో 16 రెవెన్యూ గ్రామాల్లో సర్వే పూర్తి చేయాల్సి ఉందన్నారు. సర్వే చివరి దశకు వచ్చిందన్నారు. సర్వేను పూర్తి చేసి సరిహద్దు రాళ్లను పాతాలని సూచించారు. ఇప్పటివరకు సర్వే పూర్తిచేసుకున్న రెవెన్యూ గ్రామాలకు సంబంధించి రైతులకు భూహక్కు పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ చేయాలన్నారు. మండల సర్వేయర్ రెడ్డి గవరయ్య, వీఆర్వోలు, గ్రామ సచివాలయ సర్వేయర్లు పాల్గొన్నారు.

గిరిజన హక్కులపై అవగాహన

మెళియాపుట్టి: రాజ్యాంగ కల్పించిన హక్కులను గిరిజనులు తెలుసుకోవాలని కొత్తూరు వెలుగు అసోసియేషన్ సభ్యులు పలువురు తెలిపారు. మండలంలోని కేరాశింగి పంచాయతీ పరిధిలోని నేలబొంతు గ్రామంలో గిరిజన హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బొంతు, ఎగువనేలబొంతు, జన్నిపేట గ్రామాల ప్రజలు హాజరయ్యారు. పోడుపట్టాలు పొందడం, అటవీ హక్కుల గూర్చి తెలియజేశారు. పలు హక్కుల కోసం దరఖాస్తులు ఎలా చేసుకోవాలో వివరించారు. సర్పంచ్ ఆదిలక్ష్మి, అసోసియేషన్ సభ్యులు జగన్, చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.